




రామ్‌నగర్లో ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు స్థానిక 37 వ డివిజన్ రామ్ నగర్ మూడవ వీధి లోని ఆక్రమణలను బుధవారం తొలగించారు. రోడ్డును ఆక్రమిస్తూ ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతున్నట్లు గతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన కమిషనర్ నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు. నోటీసులు జారీ చేసి సర్వే రిపోర్ట్ పరిశీలించిన అనంతరం ఆక్రమ నిర్మాణంగా నిర్ధారిస్తూ ప్రహరీ గోడ నిర్మాణాన్ని జెసిబి ల సహాయంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బంది పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ, ఆక్రమణల తొలగింపు బృందాలు పాల్గొన్నారు.



గోడను కూల్చుతున్న దృశ్యం

చిన్నతరహా పరిశ్రమలకు పెద్దపీట..!

◆ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై దృష్టి
◆కలెక్టర్లకు సిఎం దిశానిర్దేశం

రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టిపై దృష్టిపెట్టాలని నిర్ణయం చినట్లు సమాచారం. ఈ మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు, చిన్న తరహా, కుటీర పరిశ్రమలను అంతర్జాతీయ, దేశీయంగా మార్కెట్ కల్పించడం ద్వారా ఆర్థికం బలోపేతం చేయడానికి సన్నాహాలు చేస్తుంది. ఆక్వా రంగానికి పూర్వవైభవం తీసుకురా వడం, సీడ్, ఫీడ్, మార్కెట్ విషయా లతో ప్రత్యేక శ్రద్ధపెట్టడం, కృష్ణపట్నం, కిసాన్‌సెజ్, బిపిసిఎల్, మిథాని కంపెనీలను అభివృద్ధి చేయడం వంటి కీలక అంశాలపై కలెక్టర్లకు సిఎం దిశానిర్ధేశం చేసినట్లు తెలిసింది. ఈనెల 11,12 తేదీల్లో విజయవాడలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఈ విషయం లపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఒ.ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత సంపద సృష్టిస్తాం, ప్రజల్లో ఆర్థికాభి వృద్ధి సాధిస్తామని ప్రకటిం చింది. ఆర్నెల్లు గడిచిపోవడంతో ఇప్పుడు ఆదిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ పూర్తి చేశారు. జిల్లాలో కిసాన్‌సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడున్న కొన్ని రెవెన్యూ సమస్యలను ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పారిశ్రామిక వేత్తలు చొరవ చూపుతున్నారు. ఈ క్రమంలో ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఎక్కువ మంది యువతీ, యువ కులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడం ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలి సింది. కావలి సమీపంలో బిపిసిఎల్ కంపెనీ ఏర్పాటు చేయనున్నారు. ఇది ప్రారంభమైతే 40 వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుంది. నెల్లూరు వస్తుందా లేదా విశాఖపట్నం వైపు వెళుతుందా అనే అనుమనాల నడుమ చంద్రబాబునాయుడు రామాయపట్నం పరిసర ప్రాంతాల్లో వస్తుందని స్పష్టం చేసినట్లు తెలిశారు. మిథాని అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రాథమిక దశలోనే ఉంది. దీంతోపాటు రామాయపట్నం పోర్టును అభివృద్ధి చేయాల్సి ఉంది. రామాయపట్నం పోర్టు వద్ద సోలార్ ఎనర్జీ పరిశ్రమ రావాలి. దీనికి స్థానికంగానే భారీగా రానున్నాయి. కృష్ణపట్నం పోర్టు అభివృద్ధి, దాని ఆధారంగా వచ్చే పరిశ్రమ ల పైనా ప్రభుత్వం దృష్టిపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఒకప్పుడు నెల్లూరు ఆక్వా రంగంలో భాగా అభివృద్ధి చెందింది. 1996 సమయంలో జిల్లాలో 1.50 లక్షల వరకు ఆక్వా సాగు సాగేది. ప్రస్తుతం 25 వేల ఎకరాలకు పడిపోయింది. ఇందుకు ప్రధానంగా సీడ్, ఫీడ్, మార్కెట్‌లోని సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టనున్నారు. ఆక్వా రంగంలో మార్పు తీసుకురావడానికి కృషిచే యాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇదే జరిగితే జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు జరుగుతుంది. ఉపాధి హామీ పథకం ద్వార ప్రస్తుతం 82 లక్షల మందికి ఉపాధి కూలీ కల్పిస్తున్నారు. దీనిని భవిష్యత్తులో 1.20 కోట్లకు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.

చిన్న పరిశ్రమలకు అంతర్జాతీయ మార్కెట్..!

చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో డిఆర్‌డిఎ ద్వారా 500 రకాల వస్తువులు తయారీ చేస్తున్నారు. దీనికి స్థానికంగానే మార్కెట్ కల్పిస్తున్నారు. ఆదాయ వనరులు అంతంత మాత్రంగానే ఉంది. రానున్న కాలంలో 2వేల వస్తువులను తయారీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా వివిధ రకాల వస్తువులు ఆన్‌లైన్ మార్కెటింగ్ జరుగుతుంది. ఒఎన్‌డిసి ద్వారా మార్కెటింగ్ చేయనున్నారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఆయాకంపెనీల్లో మాత్రమే బిజినెస్ జరుగుతుంది. అలా కాకుండా ఒఎన్‌డిసి ద్వారా అన్ని కంపెనీల్లో సరుకులు ఆన్‌లైన్ ద్వారా అమ్మకం చేసేలా చేయనున్నారు. ఇది కార్యరూపం దాల్చితే మనం తయారీ చేసిన వస్తువులు జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో మార్కెట్ సదు పాయం కల్పించి ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి అవకాశం కలుగుతోంది. ఈ విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కలెక్టర్‌కు దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. ఏ మేరకు అమలు చేస్తారో చూడాలి.

పెన్షనర్ల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు శ్రీ జనార్దన స్వామి కళ్యాణ మండపం లో 40 వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం జరిగింది. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని ఒక ప్రభుత్వ భిక్ష కాదని సుప్రీం కోర్టు నకారా కేసులో అప్పటి చీఫ్ జస్టిస్ వై. వి. చంద్ర చూడ్ ధర్మాసనం తీర్పు 17 డిసెంబర్1982 న వచ్చిన సందర్భంగా ప్రతేడాది పెన్షనర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏ టి ఒ ఎస్. ప్రగతి పాల్గొని పెన్షనర్లను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్ర మానికి అధ్యక్షులు ఆర్.వి. చిమ్మిరి నరసింహం, మాల్యాద్రి, చెన్నయ్య, కృష్ణయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న దృశ్యం

డ్వాక్రా మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు స్వర్ణ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో ఎస్‌బిఐ కందుకూరు మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ జి శ్రీనివాస్ కళ్యాణ్ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకు రుణాల పై అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణ కుమార్, రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్, చీఫ్ మేనేజర్ రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహి ళలకు 15 కోట్ల రూపాయల చెక్కును అందిం చారు. సభ్యులకు స్కీములు స్వయంసిద్ధ, పిఎం ఇజిపి, స్టాండప్ ఇండియా మొదలగు పథకాలపై అవగాహన కల్పించారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఓ దాత సహాయంతో పేదవారికోసం కందుకూరులో వృద్ధులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషఉద్దీన్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు

బాలుడికి ముగిసిన దహన సంస్కారాలు

ప్రజాశక్తి-కందుకూరు :తన అల్లారి బిడ్డ అకాల మృతిచెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. కందుకూరు మండలంలోని అనంతసాగరం గ్రామంలో మంగళవారం విషాదం చోటు చేసుకుంది. అనంతసాగరం గ్రామానికి చెందిన గోగినేని శ్రీకాంత్, నాగమణి పెద్ద కుమారుడు కందుకూరులోని గౌతమ్ పబ్లిక్ స్కూల్లో చదువుతున్నాడు. మంగళవారం యథావిధిగా విద్యార్థిని స్కూల్ కి తీసుకురా వడానికి గౌతమ్ స్కూల్ బస్ గ్రామానికి వెళ్లింది. అన్నని స్కూల్ బస్సు ఎక్కించేందుకు తల్లిదండ్రులతో తోడుగా వెళ్లిన బాలుడు బస్సుకిందకు దూరాడు. ఇది గమనించని డ్రైవర్ బస్సు ముందుకు కదిలించడంతో మోక్షి (3) అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం తెలియడంతో పోలీసులు రంగప్రవేశం చేసి స్కూలు బస్సును కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిజానికి ఏ పాఠశాలకైనా విద్యార్థుల బస్సులకు ఒకరు డ్రైవరు, మరొకరు అటెండర్ కలిపి ఇద్దరు ఉండాలి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం విద్యార్థికి శవపరీక్ష నిర్వహించి అంత్యక్రియలు జరిపారు. కళ్లముందే కన్న బిడ్డ చనిపోవడంతో ఆ తల్లిదండ్రుల రోధనతో ఆ ప్రాంత మంతా విషాదఛాయలు అలముకు న్నాయి. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా నిబంధనలు పాటించి గట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.



చిన్నారి మృతదేహన్ని శవపరీక్ష చేయించామని నివేదిక వచ్చాక కేసును విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్‌టిఒ నాగలక్ష్మి

కందుకూరు ఆర్‌టిఒ బి.వి. నాగలక్ష్మి ప్రమాద విషయంపై వివరణ అడగగా స్కూల్ బస్సు కు సంబంధించిన పత్రా లు అన్ని సక్రమంగా ఉన్నాయని, జరిగిన ప్రమాదానికి గల కారణాలను విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

గౌతమ్ స్కూల్ యాజమాన్యం

గౌతమ్ స్కూల్ యాజమాన్యాన్ని జరిగిన సంఘటనపై వివరణ అడగగా స్కూలు బస్ అనంతసాగరం గ్రామానికి వెళ్లడం జరిగింది. చిన్నారి బస్సు కిందకు వెళ్లడం గమనించక డ్రైవర్ బస్సుని మూవ్ చేశాడు తప్ప బాబు పైకి దురుద్దేశంతో ఎక్కించలేదని చెప్పడం జరిగింది.జరిగిన సంఘటన భాదించిదని తెలిసారు.

డిప్యూటీ డిఇఒ జానకిరామ్

జరిగిన సంఘటనపై కందుకూరు డిప్యూటీ డిఇఒ జానకిరామ్ ను వివరణ కోరగా ఈ సంఘటనపై విచారణ జరిపి స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని వాటితో పాటు కందుకూరు పట్టణంలోని ప్రయివేటు పాఠశాలల బస్సులు నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా పరిశీలిస్తామన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడుపుతుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెవెన్యూ వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి -నెల్లూరు:నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, తాగు నీటి కుళాయి పన్నుల వసూళ్లను డివిజన్ల వారీగా వేగవంత చేయాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మూడవ డివిజన్ వెంగళ్ రెడ్డి నగర్ తదితర ప్రాంతా లలో కమిషనర్ బుధవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రణాళిక బద్ధంగా పన్నుల వసూళ్ల ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. డివిజన్ పరిధి లోని అన్ని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమా నులకు నోటీసులను జారీ చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న డ్రైన్ కాలువల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తు పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. స్థానికంగా ఉన్న వీధి కుక్కలను గుర్తించి వాటికి వాక్సినేషన్ శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి జనావాసా ల్లోకి విడిచిపెట్టాలని, పశువులు రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసు కోవాలని, పందులు జనావా సాలలో తిరగ కుండా కఠిన చర్యలు తీసుకో వాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికా రులు, తదితరులు పాల్గొన్నారు..

గుడ్లూరులో చలిపులి..

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్:గుడ్లూరు మండలంలో పెరుగుతున్న చలి తీవ్రత క్రమేపి పడిపోతున్న ఉష్ణోగ్రతలు పగటిపూట సుమారుగా 29 నుంచి 30 డిగ్రీలు ఉంటుంది రాత్రివేళలో 20 నుంచి 17 డిగ్రీలకు పడిపోవడం కారణంగా చలి తీవ్రత సాయంత్రం నాలుగు గంటల నుండి ప్రజలను గడగడ వణికిస్తుంది. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు.పొగ మంచు తెల్లవారుజామున ఎక్కువగా ఉంటుంది. దీంతో రహదారులపై వెళుతున్న వాహనాలకు ఎదురు వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు..



రైతాంగానికి నీరందివ్వాలి

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు మాజీ శాసనసభ్యులు దివి శివరాం ఇంటి వద్ద బుధవారం కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి కమిటీ సమావేశమై పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించింది. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండలి చైర్మన్ దివి.శివరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామాయపట్నం పోర్టు, సోలార్ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు పూర్తిప రిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయడం జరిగింది. భూములు కోల్పోయిన రైతులు పరిహారం అందక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. అధికారులు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే సరిచేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. పరిహారం అందక ఆత్మహత్మ చేసేసుకున్న రైతు కుటుంబానికి అందాల్సిన అన్నిరకాల బెనిఫిట్స్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రాళ్లపాడు రైతాంగం ఎదుర్కొంటున్న నీటి సమస్యపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని కుడి కాలువ మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి రైతాంగం పంటకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నారుమళ్లు ఎండిపోతూ దుక్కులు దున్నుకునేదానికి,పైరు వేసుకునే దానికి నీరందక కుడి కాలువ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరమ్మతులు అయ్యేనాటికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరును విడుదల చేయాలని నారుమళ్లు ఎండిపోకుండా తగిన నీటిని విడుదల చేయాలని కోరారు. సమావేశంలో చైర్మన్ దివి.శివరాం, ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కార్యదర్శి నేతి మహేశ్వరరావు, సహాయ కార్యదర్శి బూసి.సురేష్ బాబు, గౌరవ సభ్యులు పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు, రేణమాల అయ్యన్న, చీతిరాల గోపాల్, చింతరబోయిన నరేష్, సంఘా రామ్, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

టీచర్ల వినూత్న నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ టీచర్ల సమ్మె రోజు రోజుకు ఉధృత మవుతుంది. బుధవారం నగరంలో స్థానిక పొదలకూరు రోడ్డులోని గిరిజన గురుకుల పాఠశాల గేట్ వద్ద విద్యార్థులకు పాఠాలు చెబుతూ నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు .అనంతరం ధర్నా కార్యక్ర మం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ఎస్‌ఎఫ్‌ఐ ,ఏఐఎస్‌ఎఫ్, పిడిఎస్ యు మొదలగు విద్యార్థి సంఘాలు, విద్యా ర్థులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు హర్ష, సునీల్, మస్తాన్ బాబు, నరేంద్ర మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన విద్యా ర్థులు గత నెల రోజుల నుండి క్లాసులు జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రభుత్వం చోద్యం చూడడం ఆశ్చర్యం కలిగిస్తున్నదని అన్నారు. టీచర్లు అడుగుతున్న న్యాయమైన సమస్య లు తక్షణమే పరిష్కరించడానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. . కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తార, కేవీ రమణ, బుజ్జమ్మ,రాజ్యలక్ష్మి, అనిత, మహమ్మదా, సుభహాని, శ్రీనివాసులు, సునీల్, క్రిష్ణ,శివయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న దీశ్యం

జిల్లాకు భారీ వర్ష సూచన


ప్రజాశక్తి-నెల్లూరు :బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన దృష్ట్యా జిల్లాలో రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు ఆదేశాలిచ్చారు. తీర ప్రాంత ప్రజలు ,పెన్నా పరీవాహక లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల న్నారు.మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళవద్దని ,బోట్లు,వలలు జాగ్రత్త పరచుకోవాలని తెలిపారు. కంట్రోల్ రూం నెంబర్ 0861-2331261 కు తెలియ జేయాలని కోరారు.

టెలికాం అడ్వయిజరీ బోర్డుకు ఆమోదం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు జిల్లా టెలికం అడ్వయిజరీ కమిటీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖమంత్రి జ్యోతిరాధిత్య సిండియా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాస్థాయిలో టెలికం అడ్వయిజరీ కమిటీ ఏర్పాటుకు వివిధ నియోజకవర్గాల నుంచి పలువురి పేర్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. సిఫార్సులకు కేంద్ర మంత్రి ఆమోదం తెలుపుతూ సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. టెలికం అడ్వయిజరీ కమిటీకి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జిల్లా టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులుగా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలానికి చెందిన కటారి రమణయ్య, కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలేనికి చెందిన గుర్రం మాల్యాద్రి, నెల్లూరు రూరల్, శ్రీహరి నగర్‌కు చెందిన బొప్పూరు ప్రసాద్, కావలి నియోజకవర్గానికి చెందిన కుట్టుబోయిన బ్రహ్మానందం, నెల్లూరు సిటీకి చెందిన ఏటూరి రమేష్ బాబు, కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేటకు చెందిన ముంగర గోపాల్, ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలానికి చెందిన తాటికొండ అనూష, నెల్లూరు రూరల్ కు చెందిన వేదనపర్తి సురేంద్ర రెడ్డి ఎంపికయ్యారు. టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎన్నికవడంపై సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

రహదారుల అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :జిల్లాలో రహదారుల అభివృద్ధి చేయాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని వినతి సమర్పించారు. కావలి నియోజకవర్గం కావలి మండలంలో 2 లక్షలకు పైగా జనాభా నివసిస్తున్నారన్నారు. సమీప మండలాల్లో మరో 3 లక్షల జనాభా నివసిస్తున్నారని ఎంపి వేమిరెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ప్రజలు తమ వివిధ అవసరాల నిమిత్తం కావలి పట్టణానికి వస్తుంటారని, దాంతో పాటు కావలి టౌన్ ద్వారా భారీ వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగాయన్నారు. జిల్లాలో రాజుపాలెం నుంచి అల్లూరు మీదుగా రామాయపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మీదుగా రహదారిని నిర్మించాలన్నారు.



అన్నదాతలను ఆదుకుంటాం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : సాగునీటి సలహా సంఘాల ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో కలిసి సాగునీటి సంఘాల ఎన్నికల విజయవంతంపై ఆత్మకూరు నియోజకవర్గ సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో మంత్రి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయు లతో మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో సాగునీటి ఎన్నిక లను సమర్థవంతంగా నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవమైనట్లు చెప్పారు. రైతులంతా ఏకపక్షంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పక్షాన నిలిచారని, తమ ప్రభుత్వం పట్ల అపూర్వ విశ్వాసం, ప్రగాఢ నమ్మకం చూపిన రైతన్నలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి ఆనం

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఓబుల జ్యోతిబాబు జ్ఞాపకార్థంగా మండలంలోని విలుకానిపల్లి ప్రాథమిక పాఠశాల (జి.సి)లో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ వితరణగా అందజేయడం జ రిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ శాల ప్రధానోపాధ్యాయిని ఒ. స్నేహలత తమ్ముడు జ్యో తి బాబు జ్ఞాపకార్థం విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అం దజేయడం అభినందనీయం అన్నారు. గతంలో కూడా మండలంలోని ఇతర పాఠశాలలకు కూడా ఇదేవిదంగా అందజేశారని ఎంఇఒ చెప్పారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చక్కని విద్యా బుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. సర్పం చ్ గోపిరెడ్డి పావని మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపా ధ్యాయిని స్నేహలత పాఠశాల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంశించారు

ఉలవపాడులో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-ఉలవపాడు: మండలంలోని ఆత్మకూరు రైతు సేవా కేంద్రం పరిధిలో ఆది ఆంధ్ర కాలనీ వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి తిరుమల బి. తిరుమల జ్యోతి పాల్గొని వరి పొలాన్ని సందర్శించి రైతులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. వాతావరణంలో వచ్చు మార్పునకు అనుగుణంగా వరిలో ఆకు మడత, తెగులు గమనించటం జరిగింది. కార్యక్రమంలో పి. అనసూయ, గ్రామ వ్యవసాయ సహాయకులు షరీఫుద్దీన్ పాల్గొన్నారు.


జిల్లా టెలికాం డైరెక్టర్‌గా గుర్రం మాల్యాద్రి

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం నుంచి జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్‌గా కందుకూరికి చెందిన గుర్రం మాల్యాద్రి నియమితులయ్యారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు నాగేశ్వరరావు గుర్రం మాల్యాద్రి పేరును ప్రతిపాదించగా ఆయనను జిల్లా టెలికం అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాల్యాద్రి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్నారు.సహకరించిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కందుకూరు శాసనసభలు ఇంటూరి నాగేశ్వరరావుకి గుర్రం మాల్యాద్రి అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి-కందుకూరు:కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో నెల్లూరు జిల్లా టెలికం అడ్వయిజర్ కమిటీ సభ్యునిగా కందుకూరు నియోజక వర్గం నుంచి గుర్రం మాల్యాద్రి ఎంపి కయ్యారు.. ఈ సందర్భంగా కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గుర్రం మాల్యాద్రిని బుధవారం ఘనంగా సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ల రవిచంద్ర, రవీంద్ర, కొండలరావు, చుండూరి ప్రసాద్, గుర్రం మల్లికార్జున, ఇతర నాయకులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం



స్టేషన్‌లో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు: నెల్లూరు డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ టి. శ్రీనివాస రావు కందుకూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల గురించి తెలుసుకున్నారు. వాటిపై పలు సూచనలు చేసి సిబ్బందితో వారికి కేటాయించిన పరిధిలోని గ్రామాలు, మండలాలలో నేర సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు.కందుకూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్ఐ బి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

ప్రజాశక్తి -నెల్లూరు: పేద ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు సంయుక్తంగా కృషి చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ కోరారు.బుధవారం నగరంలోని ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత నూతనంగా ఎంపికైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మడపర్తి శ్రీనివాసులు, వీర బ్రహ్మారెడ్డి, సయ్యద్ అబీదా సుల్తానా, దార్ల మల్లిఖార్జున్, మొగరాల సురేష్ తదితరులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దా నాయక్ పరిచయం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశం తర్వాత ఆరోగ్యశ్రీ విభాగంలో మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. సమావేశంలో అనుమతులిచ్చిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎ సి ఎస్ ఆర్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్ వి వి రాజ మన్నార్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్ నాథ్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ విభాగాధిపతులు డాక్టర్ నరేంద్ర, డాక్టర్ మస్తాన్ భాషా, ఇతర వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

మైనారిటీ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వాలు మైనారిటీల హక్కులను కాలరాస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మైనారిటీల హక్కుల దినోత్సవం సందర్భంగా నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు నామమాత్రంగా మైనారిటీల హక్కుల దినోత్సవం జరుపుతున్నారని పేర్కొన్నారు. దేశంలో గత 11 సంవత్సరాల నుండి వివిధ కారణా లతో దాడులు ఎక్కువయ్యాయని, హిజాబ్ పేరుతో, హలాల్ పేరుతో, తినే తిండి పేరుతో దాడులు చేస్తున్నా రన్నారు. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నా యన్నారు. దేశంలో ఉన్న మైనార్టీలలో అభద్రతాభావంలో ఉన్నారని వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బిపిఎల్ నరసింహ మాట్లాడుతూ మణిపూర్లో మారణ హోమాలు జరిగితే కనీసం ప్రధాన మంత్రి చూడను కూడా చూడలేదన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి మైనారిటీలను రక్షించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, సయ్యద్ అన్సర్, షేక్ ఫయాజ్, షేక్ సమీవుల్లా, డివైఎఫ్ఐ నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఆవాజ్, ఇతర నాయకులు

జనసేన నీటి సంఘాల అధ్యక్షులకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో నూనె మల్లికా ర్జున యాదవ్ కోవూరు, సర్వపల్లి నీటి సంఘాల అధ్యక్షులను సన్మానించారు, బుధవారం కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో ఇటీవల నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన వారికి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఆఫీసులో ఘనంగా సన్మానించారు.. ఆయా గ్రామాల్లో ప్రజలకు సాగు,తాగు నీరు అదించడంలో నీటి సంఘాల పాత్ర కీలకం అని జనసేన నాయకులు అన్నారు. నీటి వనరుల సంరక్షణ, అభివృద్ధి కోసం గెలిచిన సభ్యులు తమ పదవులను సమర్థవంతంగా ఉపయోగిం చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం కోసంజనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్కన ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ, నీటి సంఘాలు గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, గెలిచిన ప్రతినిధులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో గునుకుల కిషోర్, కృష్ణా రెడ్డి, రవి, కాకు మురళి,శ్రీనివాసుల రెడ్డి, ముదిరాజ్ శ్రీను,సురేష్ బి, భవాని నాయుడు, వెంకటరమణమ్మ,నందిని,కస్తూరి పార్టీ నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు గ్రామపంచాయతీ ఆవరణంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్ హమీద్‌బాషా పాల్గొని మాట్లాడుతూ వింజమూరు పంచాయతీ పరిధిలోని రైతులందరూ మీ భూమి – మీ హక్కు అనే నినాదంలో భాగంగా రైతులందరూ మీ భూ సమస్యలపైన ఫిర్యాదులను ఇవ్వొచ్చని కోరారు. ఆ ఫిర్యాదులను వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ హమీద్ బాషా, పంచాయతీ సర్పంచ్ ఎన్.సుజనా, ఆర్ఐలు, విఆర్ఒలు, కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : మండల కేంద్రమైన దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్ –1లో బుధవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల ప్రజలు పాల్గొని భూ సమస్యలు సంబంధించిన విషయాలను స్థానిక తహశీల్దార్ వై.నాగరాజుకు వివరించారు. గురువారం దుత్తలూరు గ్రామ సచివాలయం బిట్ –11లో భూ రీసర్వే సదస్సు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, టిడిపి మండల, గ్రామ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయా గ్రామాల్లోని రైతులు రెవెన్యూ పరమైన సమస్యలుంటే ఈ సదస్సు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎన్.శ్రీవాణి, ఎం.నాగరాజు, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆరి రాకేష్, సర్వేయర్ రమేష్ గౌడ్, విఆర్ఒ నాగేశ్వరరావు ఉన్నారు.



వ్యవసాయ కళాశాలలో ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో 2024 నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ వ్యవసాయ కోర్స్‌లో మీ ఊహలను పునర్నిర్మించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని సీనియర్ విద్యార్థుల నుంచి సలహాలు తీసుకోవాలని, సీనియర్ విద్యార్థులతో స్నేహంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు, ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మ జి.శివన్నారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ పి.చెన్నారెడ్డి, తహశీల్దార్ ఎం.సుభద్ర, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ, మోడర్న్ దుస్తుల్లో నాటకాలు ఆచార నృత్యాలు ఆటలు ఆహుతులు ఆకర్షించాయి. కార్యక్రమంలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి కళాశాల అధ్యాపకులు డాక్టర్ రఘునాథ రెడ్డి డాక్టర్ సునీత, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ కిషన్ తేజ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమలప్రియ, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వికలాంగుల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలను బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండలంలోని దివ్యాంగులు వారి తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వికలాంగులతో ప్రదర్శించబడ్డ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర వరప్రసాద్ మాట్లాడుతూ వికలాంగుల్లో ఎన్నో అంతర్గత శక్తులు ఉంటాయని, వాటిని వెలికితేయడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు జ్యోతి, ధనలక్ష్మి, ఎం.ఆర్.జి. రాజేంద్రకుమార్, ఫిజియోథెరపిస్ట్ రఫీ, మర్రిపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, మర్రిపాడు ఎస్‌సి కాలనీ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఐఇఆర్‌టి ఉపాధ్యాయులు అనిత, విజయలక్ష్మి, సిఎంఆర్‌టిలు కస్తూరయ్య, శ్రీనివాసులు, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది జి.శ్రీనివాసులు, కె.శ్రీనివాసులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు కుట్టుమిషన్‌ను వితరణ చేశారు. ప్రవాస భారతీయులు (యూ.ఎస్.ఎ.) కన్నెగంటి చంద్ర సతీమణి మంజుల సహకారంతో వారి తల్లి దండ్రులు (కన్నెగంటి సామ్రాజ్యం, వెంకటనారాయణ) పేర్లపై బుధవారం కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళకు కుట్టు మిషను ఒకటవ పట్టణ ఎస్ఐ జమాల్‌ఖాన్ ఆధ్వర్యంలో అందించారు. చంద్ర సహకారంతో కుట్టు మిషను అందించడం చాలా సంతోషంగా వుందని ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి అన్నారు. కార్యక్రమంలో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు బి.సి. ఐక్యతా భవన్ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, ట్రస్ట్ బాధ్యులు కమల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య' విద్యార్థిని ఎంపిక



ప్రజాశక్తి-కావలి : కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న కె.వి.సుశీత ఎన్.ఎస్.ఎస్. జాతీయ సమైక్య శిబిరానికి ఎంపికయ్యారు. అందుకు కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. 21 నుండి 27వ తేదీ వరకు మధ్య ప్రదేశ్, గ్వాలియర్‌లోని లక్ష్మీ భాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఎన్.ఎస్.ఎస్ జాతీయ సమైక్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్, కళాశాల ప్రిన్సిపల్ పి.వి.రావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా సామాజిక సేవతోపాటు మానసికంగా దృఢంగా మార్పుచెందేందుకు స్పోర్ట్స్‌లో కూడా ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవికాంత్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయి తేజ, కళాశాల సిబ్బంది పాల్గొని కె.వి.సుశీతను అభినందించారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ కావలి నియోజకవర్గంలో మత్స్యకార విభాగ ఉప కార్యదర్శి శ్రీను ఆధ్వర్యంలో పలువురు మత్స్యకారులు బుధవారం జనసేన కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ అలహరి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అలహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీపై రోజురోజుకు ప్రజలలో కావలి నియోజకవర్గంలో తాము చేస్తున్న కార్యక్రమాలు వెళ తున్నాయన్నారు. పార్టీలో చేరిన డాక్టర్ రవి, ఏడుకొండలు, రవికుమార్, దాస్, నాగా, బాబు, నాయకులు శివకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సుధీర్, బాలు, మస్తాన్, శ్రీను పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పించేందుకే టెక్ స్కిల్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశామని, దానిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ అన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం టెక్ స్కిల్ ఆన్ 4.0 ఫౌండేషన్ కోర్సును ప్రారంభించారు. ఎపిసిబిఇ ఎడ్యుటెక్ ఫౌండేషన్ సంస్థ ద్వారా ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా అంకిత్ దీక్షిత్, మేధినిలు వ్యవహరించారు. కార్యక్రమంలో సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ పి.గాయత్రి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్.పెంచలయ్య, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ టి.రవికుమార్, సివిఎస్ఇ విభాగాధిపతి టి.సాయిప్రసాద్‌రెడ్డి, ఐటి విభాగాధిపతి డాక్టర్ పి.నాగేంద్ర కుమార్, కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్ ఆర్.రాజన్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్‌కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే ఎండియు డ్రైవర్లు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు తప్పక పాటించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ నిర్మలానందబాబా పేర్కొన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన డీలర్లు, ఎమ్‌డియు డ్రైవర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ బాలకోటయ్య పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్‌కె నాసర్, ఆర్ఐ రాకేష్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, డీలర్ల అసోసియేషన్ నాయకుడు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎంఆర్‌పి ధరలకే ఎరువులు అమ్మాలి

ప్రజాశక్తి-కొడవలూరు : రైతులకు ఎంఆర్‌పి రేట్లకే ఎరువులు అమ్మాలని వ్యవసాయ అధికారి సంగం.గీత తెలియజేశారు. ఆయన బుధవారం మండలంలోని తలమంచి గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల్లో ఫిజికల్ స్టాకు, ఇపిఒఎస్ మిషన్‌లో ఉన్న స్టాక్, స్టాక్ రిజిస్టర్‌లను ఆయన తనిఖీ చేశారు. అందరూ కూడా ఎరువుషాపుల్లో ఎరువులు నిల్వలో అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో విజయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎ.శివజ్యోతి, ప్రసాదు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ



ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సర్పంచులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఎంపిపి అధ్యక్షతన ఎంపిడిఒ ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి పద్మజా రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో గెలిచిన సర్పంచులు పార్టీలకతీతంగా పనిచేయాలని, పార్టీలు శాశ్వతం కాదని గెలిచిన తర్వాత ఆ గ్రామం మొత్తానికి మొదటి పౌరుడు సర్పంచి అని సర్పంచులను ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఎఎస్‌పేటలో దర్గా ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా కొనియాడుతుం దని, ఇక్కడ పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, దర్గాను మరింతగా అభివృద్ధి చేయాలని ముఖ్య అతిథిగా విచ్చేసిన జెడ్‌పి డిప్యూటీ సిఇఒ మోహన్ రావుకు విన్నవించారు. తదనంతరం జెడ్‌పి సిఇఒ మాట్లాడుతూ గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి 17 అంశాలను లక్ష్యాలను ప్రజలకు అందించాలని తెలియజేశారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, వీధి దీపాలు కొత్తగా ఇల్లు, తాగునీరు, నిరక్షరాస్యత, పేదరిక నిర్మూలన, బాల్య వివాహం అరికట్టడం, ఎంఎస్ఎం ఈ సర్వేను సమర్ధ వంతంగా నిర్వహించడం, గ్రామంలోని చిన్నతరహా బంకులు, అంగళ్లను సర్వే నిర్వహించి వారి జీవనోపాధి కోసం ఆర్థిక వెసులుబాటు కోసం బ్యాంకర్లతో మాట్లాడి ఆర్థికసాయాన్ని అందించాలని, కేవలం జీతానికే కాకుండా గ్రామంలోని ప్రజల అవసరాలకు పని చేయాలని తెలియజేశారు. శిక్షణ కార్యక్రమం లో వెలుగు ఎపిఎం సతీష్ మాట్లాడుతూ 2003లో పేదలందరికీ ఫుడ్ సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు, గ్రామీణ ప్రాంతాల ప్రజల నిత్యావసరాలైన తినడానికి తిండి, వేసుకోవడానికి దుస్తులు, ఉండడానికి ఇల్లు కచ్చితంగా సమకూర్చే విధంగా వారికి చేయూతనివ్వాలని, పేదరికం నిర్మూలించాలన్నారు. ఇఒపిఆర్‌డి రమేష్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో స్థానిక సంస్థల భాగస్వామ్యం గురించి రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంపిడిఒ ప్రారంభించారు. గాంధీజీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ల చిత్రపటాలకు అధికారులు ప్రజా ప్రతినిధులు పుష్పమాలలతో అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి తిరుపతయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారదమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ చిన్నబ్బయ్య, ఎఇపిఆర్ శివారెడ్డి, పంచా యతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది శిక్షణ ఇచ్చారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



అనంతసాగరంలో..



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో పంచాయతీల సుస్థిర అభివృద్ధిపై జరుగుతున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపిడిఒ అప్పాజీ, ఎపిఎం ఖాజా రహంతుల్లా పాల్గొని మాట్లాడారు. గ్రామాల పంచాయతీల అభివృద్ధిలో సుస్థిర లక్ష్యాలు సాధనకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు పరచాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, వెలుగు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

ప్రజాశక్తి-కావలి

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీలు ఆపు చేయాలని కోరుతూ బుధవారం కావలి రూరల్ మండల సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ విద్యుత్ శాఖ వారు ఇప్పుడున్న మీటర్లను తీసివేసి, స్మార్ట్ మీటర్లు పెడుతున్నారన్నారు. మొదట ప్రభుత్వ కార్యాలయాలు, తరువాత వ్యవసాయ కనెక్షన్లకు పెడుతున్నారని, ప్రజలు ఆమోదిస్తే ఇళ్లకు కూడా పెట్టబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దానివల్ల ప్రజలపై ఇబ్బడి, ముబ్బడిగా భారం పడబోతుందన్నారు. ఈ స్మార్ట్ మీటర్లు పెట్టినందుకు నెలకు కరెంట్ బిల్లుతో పాటు రూ.100 నుండి రూ.150 వరకు అదనపు భారం పడుతుందన్నారు. ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా గంటకొక రీడింగ్ చొప్పున, సాయంత్రం 6 గంటల తర్వాత పగటి కన్నా రాత్రి రెండింతలు బిల్లు వచ్చేలా చేస్తారన్నారు. అదాని, లాంటి బడా పెట్టుబడీదారులకు కాంట్రాక్టులు అప్పాజెప్పారన్నారు. ఇందులో కొట్లాది రూపాయలు కుంభకోణం జరిగిందన్నారు. టెలిఫోన్ (మొబైల్) సంస్థలవలే భవిష్యత్‌లో ప్రయివేట్ విద్యుత్ సంస్థలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలపై భారం విపరీతంగా పెరుగుతుందన్నారు. ఎస్.సి., ఎస్.టి. వృత్తిదారులకు ఇచ్చే రాయితీలు ఎగవేస్తారన్నారు. కనుక స్మార్ట్ మీటర్లను రద్దు చేసి, సర్దుబాటు ఛార్జీలను ఆపి, కరెంట్ ఛార్జీలను తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.జాన్, వై.మణి, డి.నరేంద్ర, కమలాకర్, ఎస్.మధు, ఎ.శ్రీనివాస్, వ్యకాసం కావలి మండల అధ్యక్షులు మారుపూడి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సిపిఎం, వ్యకాసం నాయకులు

గుర్రం మాల్యాద్రికి అభినందనలు

ప్రజాశక్తి-లింగసముద్రం

జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యునిగా కందుకూరు నియోజకవర్గం నుంచి గుర్రం మాల్యాద్రి ఎంపికైన సందర్భంగా బుధవారం తెలుగు యువత మండల అధ్యక్షులు అడపా రంగయ్య అభినందనలు తెలిపారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో టెలికం అడ్వైజర్ కమిటీలో సభ్యులుగా నియమితులవడం సంతోషంగా ఉందన్నారు.



వేమిరెడ్డి దంపతులు, ఇంటూరితో ఉన్న మాల్యాద్రికి అభినందనలు తెలిపిన రంగయ్య

కస్తూర్బా పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని ఎఎస్‌పేట గ్రామపంచాయతీ పరిధిలోని గండువారిపల్లి గ్రామ సమీపంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా జెడ్‌పి ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి మోహన్‌రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పరిసర ప్రాంతాలు మురికి నీటితో, చెత్తాచెదారంతో నిండి ఉండటాన్ని ఆయన గమనించారు. ఎఎస్‌పేట పంచాయతీలోని గ్రీన్ అంబాసిడర్, పంచాయతీ కార్యదర్శి షరీఫ్ వినాయక్ తదితరులతో ఆయన మాట్లాడుతూ సత్వరమే పారిశుధ్యాన్ని మెరుగుపరిచి మురికి కాలువలను శుభ్రం చేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ ఇఒపిఆర్‌డి రమేష్‌తో ఆయన మాట్లాడుతూ మీరు బాధ్యతగా ఈ పనిని పూర్తిచేయాలని, ఈ పాఠశాలలో సుదూర ప్రాంతాల నుంచి పిల్లలు ఇక్కడ విద్యను అభ్యసించడానికి చేరి ఉన్నారని యుద్ధ ప్రాతిపదికన సత్వరమే పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి పద్మజా రెడ్డి, ఎంపిడిఒ పి ప్రసన్నకుమారి, ఎపిఒ సునీల్, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ, పంచాయతీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న జెడ్‌పి డిప్యూటీ సిఇఒ



జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఎఐఎల్‌యు నాయకులు

లా సీట్లను పారదర్శకంగా కేటాయించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

విఆర్ లా కళాశాలలో మేనేజ్‌మెంట్ సీట్ల కేటాయింపులో పారదర్శకత పాటించాలని ఐలు (ఎఐఎల్‌యు) నాయకులు పేర్కొన్నారు. ఆ మేరకు విఆర్ విద్యాసంస్థల ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐలు విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ పచ్చా.కిరణ్ మాట్లాడుతూ విఆర్ లా కాలేజ్ మేనేజ్‌మెంట్ సీట్ల కేటాయింపులో రాజకీయ పైరవీలు నడుస్తున్నాయనే ప్రచారం జరుగుతుందని, కొంతమంది సీట్ ఇస్తామని చెబుతూ, డబ్బు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నెల్లూరు విఆర్ న్యాయ కళాశాలలో మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీ చేయనపుడు పారదర్శకత పాటించాలని కోరుతున్నానన్నారు. విఆర్ విద్యాసంస్థల్లో న్యాయ కళాశాల మాత్రమే సజీవంగా ఉందని, గత సంవత్సరం వరకు మేనేజ్‌మెంట్ అడ్మిషన్లలో లాసెట్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇచ్చేవారని, లాసెట్ అభ్యర్థులు పోనూ, సీట్లు మిగిలి ఉంటే, లాసెట్ లేని దరఖాస్తుదారులకు డిగ్రీలో వచ్చిన మెరిట్ ఆధారంగా, లా సీట్ల కేటాయింపు జరిగేదని తెలిపారు. స్వాతంత్ర్యానికి పూర్వమే తక్కువ ఖర్చుతో పేదవారికి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన విద్యాసంస్థ 'విఆర్' అని తెలిపారు. ఈ విద్యాసంస్థలకు ఎందరో మేధావులను, మహనీయులను, ప్రముఖులను దేశానికి అందించిన చరిత్ర ఉందన్నారు. రాజకీయ పైరవీలకు, మధ్యవర్తులకు అవకాశం లేకుండా, లాసెట్ ర్యాంకులు, డిగ్రీలో వచ్చిన మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయింపు చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో నెల్లూరు లా స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శివ, కార్యదర్శి జి.సుధీర్, లా విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డైలీ కార్మికులను ఆప్కాస్‌లో నియమించాలి

ప్రజాశక్తి-కావలి

పట్టణంలో పారిశుధ్య పనులు చేస్తున్న దినసరి కూలీలను ఆప్కాస్‌లో చేర్చాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు టౌన్ కార్యదర్శి యర్రంశెట్టి కృష్ణమోహన్ మాట్లాడుతూ పట్టణంలో సుమారు ఐదు సంవత్సరాల నుండి డైలీ కార్మికులుగా పారిశుధ్య పనులు చేస్తున్నారని, వీరి జీతాలు చాలా తక్కువ అని తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేస్తున్నారని వారికి వచ్చే జీతాలతో వారి కుటుంబాలు గడవడం లేదన్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రాణాలకు కూడా తెగించి పారిశుధ్య పనులు చేసి ప్రజారోగ్యానికి తోడ్పడ్డారన్నారు. వీరిని ఆప్కాస్‌లో చేర్చక పోవడం చాలా అన్యాయమన్నారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం 40 ఖాళీలు ఉన్నట్లు సమాచారం ఉందని, ఈ ఖాళీలలో పనులు చేస్తున్నవారిని నియమించకుండా అధికార పార్టీ అండతో కొత్తవారిని ఆప్కాస్‌లో చేర్చాలని మున్సిపల్ అధికారులు ప్రయత్నాలుచేస్తున్నారని, అధికార పార్టీ అండతో ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇది చాలా దుర్మార్గమని పనులు చేసే కార్మికులనే ఆప్కాస్‌లో నియమించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా 60 సంవత్సరాల పేరుతో కొంతమందిని పనుల నుండి నిలిపి వేశారన్నారు. వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులలో ఒకరిని నియమించలేదన్నారు. ఇప్పటికైనా పనులు చేస్తున్న కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, కార్మికులు పాల్గొన్నారు.



సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

రైతుల ధర్నా

ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని అక్కరాజు వారి కండ్రికలోని ఇనాం భూముల్లో కొంతమంది ఆక్రమణదారులు చొరబడి రాత్రికిరాత్రి భూములు చదును చేస్తున్నారని, దానిపై అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని రైతులు బుధవారం బోగోలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం వెంకటేశ్వర్లు, పార్వతమ్మలు మాట్లాడుతూ బోగోలు మండలం అక్కరాజు వారి కండ్రికలో మొత్తం 900 ఎకరాల 13 సెంట్లు ఇనాం భూమి ఉందని, ఈ భూమిలో గత 60 సంవత్సరాల నుండి తాము వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నామని అక్కరాజువారి కండ్రికలో ఏ ఒక్క రైతుకు వన్ బి, అడంగల్, పాసుపుస్తకాలు లేవని తెలిపారు. గతంలో బోగోలు తహశీల్దారుగా పనిచేసిన ఓ అధికారి కొంతమంది రాజకీయ నాయకులతో కుమ్మక్కై, సర్వే నెంబర్ 935, 936లో 56 ఎకరాలకు పట్టా తెచ్చారని తెలిపారు. తాము 60యేళ్ల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ఇంతవరకు గ్రామంలో ఏ ఒక్క రైతుకు పట్టా పాస్ పుస్తకాలు లేవని, 56 ఎకరాలకు సంబంధించి పట్టా పుస్తకాలు ఎలా వచ్చాయో నిజానిజాలు నిగ్గు తేల్చాలని కోరారు. తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహశీల్దార్ భరత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. బాలకృష్ణ, వేణు, వెంకటేశ్వర్లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణం, గ్రామాలలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎంపిడిఒ అప్పాజీ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని యూనియన్ రోడ్డు లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద అధ్వానంగా ఉన్న చెత్తపై ఎంపిడిఒ స్పందించి వెంటనే చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచారు. అనంతరం వీధికి సమీపంలోని నివాసాల ప్రజలకు చెత్తాచెదారాన్ని, వ్యర్థాలను వెయ్యొద్దని పలు సూచనలు సూచించారు. పంచాయతీ కార్మిక సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం వర్ష ప్రభావం వల్ల ప్రజలు మరింతగా పారిశుధ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. పారిశుధ్యపై తక్షణ చర్యలు చేపట్టడంతో ఎంపిడిఒకు ఆసుపత్రి సిబ్బంది సమీప ప్రజలు అభినందనలు తెలిపారు.



ప్రతి ఎకరాకూ నీరందిస్తాం..

ప్రజాశక్తి-లింగసముద్రం

రాళ్లపాడు ప్రాజెక్టు కింద ఆయకట్టులో పంట పండిస్తున్న ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని ప్రాజెక్ట్ డిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టు కుడికాలువ తూము షట్టర్ ఎత్తి నీరు విడుదల చేసే సమయంలో గేటుకు స్క్రూరాడ్, షట్టర్‌కు మధ్యలో ఉన్న లింకు రాడ్ తెగిపోవడం వల్ల సాగుకు సరిపడా నీటి సరఫరా చేయలేకపోయామని తెలిపారు. ప్రస్తుతం కాలువకు 110 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం సాగులో ఉన్న 8500 ఎకరాలకు 135 క్యూసెక్కుల నీరు అవసరం ఉందన్నారు. మెగా కంపెనీ ద్వారా 50 హెచ్‌పి, 75 హెచ్‌పి పంపులను తెప్పించి శుక్రవారం నుండి సరిపడా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.

సర్పంచ్‌కు చెక్ పవర్ రద్దు..

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని నార్త్ కొండాయపాలెం గ్రామంలో బిల్లులు చెల్లించే వ్యవహారంలో నిర్లక్ష్యం వహించినందుకు సర్పంచ్ కె.రమణమ్మ చెక్‌పవర్ మూడు నెలలపాటు రద్దు చేస్తూ బుధవారం జిల్లా పంచాయతీ అధికారి ఎల్.శ్రీధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నార్త్ కొండయ్యపాలెంకు సంబంధించిన సిమెంట్ రోడ్ల బిల్లులను చెల్లించే విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు గుత్తేదారుడు మండల తెలుగు యువత ముజే లక్ష్మీనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వులు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. అలాగే నిర్లక్ష్యానికి గల కారణాలను 15 రోజులలో సంజాయిషీ ఇవ్వాల్సిందిగా కోరినట్లు ఆ ఉత్తర్వులో ఉంది.

మాజీ సర్పంచ్‌పై దాడి..

ప్రజాశక్తి-వరికుంటపాడు

మాజీ సర్పంచ్‌పై వ్యక్తి దాడి చేసిన సంఘటన మండలంలోని విరువూరులో బుధవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు మేరకు.. కృష్ణంరాజుపల్లి మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు పందిటి శ్రీనివాస్‌రాజు విరువూరులోని పొలం వద్దకు వెళుతుండగా కాపుకాసిన విరువూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గడ్డం బాల నారాయణరెడ్డి కర్రతో దాడి చేసి గాయపరిచాడు. ఈ మేరకు స్థానికులు శ్రీనివాసులను పామూరు వైద్యశాలకు తరలించారు. వరికుంటపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ ఎంఎల్ఎ మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు, చేజర్ల మండలాల్లో పలువురు వైసిపి నాయకులను బుధవారం మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. చేజర్ల మండలం గాలిపాళెం గ్రామంలో పోలంరెడ్డి పుల్లారెడ్డి కుమారుడు పోలంరెడ్డి విజయశంఖర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయనవెంట మండల వైసిపి నాయకులు ఉన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు వైసిపి నాయకులు సయ్యద్ జమీర్ బాషా, కౌన్సిలర్ నౌషాద్ బేగంల కుమారుడు జహీర్ అనారోగ్యానికి గురై ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండడంతో వారిని విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. జహీర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని కుటుంబసభ్యులకు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. మాజీ జెడ్‌పి డాక్టర్ ఆదిశేషయ్య, చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, ముజీబ్, ముతీవర్ ఉన్నారు.

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-వింజమూరు

మండల పరిధిలోని ఉపాధి హామీ త్వరగా చేపట్టిన పనులను కేంద్ర జలశక్తి అభియాన్ అఫీషియల్స్ శ్రీ సచ్చిదానందకుమార్ పట్నాయక్ బృందం పరిశీలించారు. ముందుగా వింజమూరులోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన రూఫ్‌వాటర్ హార్వెస్టింగ్ స్టిక్కర్స్ ఉపాధి పనుల ద్వారా చేపట్టిన హార్టికల్చర్ పరిశీలించారు. తర్వాత చాకలికొండ పంచాయతీ పరిధిలో నిర్మించిన కొలను దర్శించి పలుసూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పిడి గంగాభవాని, ఇరిగేషన్ డిఇ రమణయ్య, ఎంపిడిఒ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జెడ్‌పిపి ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్‌లను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అదేవిధంగా మండల పరిషత్‌లో నిర్వహిస్తున్న 36 రిజిస్టర్ గురించి సిబ్బందికి పని సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, ఎఒ, సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

- మాజీ ఎంఎల్ఎ మేకపాటి ఆత్మీయ సమావేశంలో

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టి సారించారని, ఇందుకోసం పార్టీలో చురుగ్గా పనిచేసే వారితో కమిటిలను ఏర్పాటు చేసి పార్టీ నిర్మాణాత్మకంగా బలంగా ఉండేలా దృష్టి సారిద్దామని ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో నియోజవర్గంలోని పలు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ మేకపాటి మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్రాంతి అనంతరం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు రోజుల పాటు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఆయన పర్యటన ప్రారంభానికి ప్రారంభానికి ముందే పార్టీలోని జిల్లా కమిటీలో ఆత్మకూరు నియోజకవర్గం నుండి స్థానాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలు, గ్రామ కమిటీలు, గ్రామ అనుబంధ కమిటీలన్నింటినీ భర్తీ చేసేలా నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. దాంతో ఏర్పాటు చేసిన కమిటీల సభ్యులతో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుందని, భవిష్యత్తు కార్యాచరణ ఆయన ఆదేశాలకు అనుగుణంగా చేద్దామని, ప్రస్తుతం ఏర్పాటు చేసే కమిటీల సహకారంతో పార్టీని ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకెళ్లొచ్చన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని, వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయకుండా ఎటువంటి అవరోధాలు సృష్టించినా తన దృష్టికి తీసుకురావాలని, వాటిపై అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఓటమిలోని నిరాశ నిస్పృహాలో నుంచి బయటకు వచ్చి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పోరాటాలకు సిద్ధం కావాలని, 13వ తేదీ నిర్వహించిన అన్నదాతకు అండగా వైసిపి విజయవంతమైందని, 27న పెంచిన విద్యుత్ ఛార్జీలపై నిరసనగా జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య, చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, డాక్టర్ ప్రణీత్, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ఆంద్రా సుబ్బారెడ్డి, బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, సుందరరామిరెడ్డి, కాశీరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కోవూరు : ఒంటరితనాన్ని భరించలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. జాతీయ రహదారిలోని లాజిస్టిక్స్‌లో పని చేసేందుకు బీహార్ నుంచి లక్ష్మణ్ నోనియా ఇటీవల వచ్చాడు. కొంతకాలం సక్రమంగా పనిచేసుకుంటూ ఇటీవల కాలికి దెబ్బతగలడంతో కొంత అనారోగ్యానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఇంటిపై బెంగ పెట్టుకుని ఒంటరితనాన్ని భరించలేక బుధవారం తెల్లవారుజామున లాజిస్టిక్స్ ప్రాంతంలో ఉన్న ఒక రూములో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పక్కనే ఉన్న కూలీలు లక్ష్మణ్ నోనియాను హుటాహుటిన అంబులెన్స్ నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. అంతలో అతను మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని ఖాదర్‌బాషా, హెడ్ కానిస్టేబుల్ రషీద్ పరిశీలించి అక్కడ ఉన్న కూలీలతో లక్ష్మణ్ నోనియా ఆత్మహత్యపై పూర్తి వివరాలను సేకరించారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'గ్రంధి'కి నివాళులు

ప్రజాశక్తి-కావలి : కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కావలి అభివృద్ధి కోసం ప్రతీక్షణం పరితపించి, తన జీవితాంతం వరకు ప్రజాసేవలోనే గడిపిన మహోన్నత వ్యక్తి గ్రంధి యానాదిశెట్టి అని అన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య ప్రముఖులు, కావలి టిడిపి ముఖ్య నాయకులు పాల్గొని గ్రంధి యానాదిశెట్టికి నివాళులర్పించారు.

విద్యార్థులకు స్వెటర్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (డిపిఇపి) రుద్రకోటలో ఎం.మోజెస్ రత్నాకర్, పింకీల కుమారుడు రయన్ లారెన్స్, జన్మదిన సందర్భంగా బుధవారం పాఠశాలలో ఉన్న విద్యార్థులకు, అంగన్‌వాడీ విద్యార్థులకు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్వెటర్లు బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసులు, ఎం.సుదర్శనం పాల్గొన్నారు.